క్లుప్తంగా

అంబులెన్స్ ప్రారంభం


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్‌పర్సన్

నాగార్జునసాగర్ : మున్సిపాలిటీ పరిధిలోని కమల నెహ్రూ ప్రభుత్వ ఆస్పత్రికి 'సేవ్‌ది చిల్డ్రన్ ఇండియా' అనే స్వచ్ఛంద సంస్థ విరాళంగా అందజేసిన అంబులెన్స్‌ను మంత్రి జగదీశ్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష, వైస్ చైర్మన్ బిన్ని, కౌన్సిలర్లు రమేశ్, రామకృష్ణ, మంగ్తానాయక్, ఆదాసు నాగరాణి, నాగశిరీష పాల్గొన్నారు.

మంత్రికి వినతి..
పెద్దవూర మండలంలో అక్రమంగా భూములు కబ్జా చేసిన శాగం ఈశ్వరమ్మపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి నాగార్జునసాగర్‌కు వచ్చిన మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కోరె రమేశ్, నరేష్, జటావత్ రవినాయక్ తదితరులున్నారు.

మత్స్యకార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన సంఘం సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని రాయినిపాలెం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మొర సత్యం, ఉపాధ్యక్షుడిగా వాకిటి వెంకన్న, కార్యదర్శిగా ఈర్ల సైదులు, డైరెక్టర్లుగా వీర్ల గురువయ్య, చిన్ననర్సయ్య ఎన్నికయ్యారు.

గిరిజన సంఘం కమిటీ ఎన్నిక
తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పట్టణంలో తెలంగాణ గిరిజన సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొర్ర రాజునాయక్, ప్రధాన కార్యదర్శిగా మునావత్ హరినాయక్, ఉపాధ్యక్షులుగా హనుమంతు, రాజు, మోహన్, సహాయ కార్యదర్శిగా చందునాయక్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రజాదరణ ఓర్వలేకనే ఫోన్‌ట్రాప్


మాట్లాడుతున్న ఆదిమళ్ల వెంకన్న

పెద్దవూర : రాష్ట్రంలో బీఎస్పీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అధికార పార్టీ నాయకులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ట్రాప్ చేస్తున్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమళ్ల వెంకటేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ గణనను చేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోన్‌ట్రాప్ చేయడం మాత్రం తెలుసు అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తు ప్రసాద్, రేపాక నర్సింహ, కుక్కమూడి ముత్యాలు, వెంకన్న పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న సౌజన్య, కవితలను బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్, శ్రీనయ్య, కొర్ర లోక్యానాయక్, దేవకుమార్, అశోక్‌రెడ్డి, నరసింహాచారి, చంద్రయ్య, జనార్దన్‌రెడ్డి, జగదీశ్, శ్రీపతిరావు, వెంకటేశ్వర్లు నల్ల నరసింహ, సూర్య, కలమ్మ, సౌజన్య, ఉమామహేశ్వరి, సరస్వతి, మంజుల, సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయకపోవడం బాధాకరం

పెద్దవూర : ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసినా నేటికి ప్రభుత్వం మంజూరు చేయకపోవడం బాధాకరమని, వెంటనే రుణాలు మంజూరు చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ వర్గపోరుతో 2021–22 సంవత్సరంలో మంజూరైన కార్పొరేషన్ రుణాలను పంపిణీ చేయకుండా అడ్డుకుంటున్నారని, ప్రభుత్వం, అధికారులు వెంటనే దృష్టి సారించి రుణాలు అందేలా చూడాలని కోరారు.

పంచాయతీలకు పక్కా భవనాలు

- 12 భవనాలకు నిధులు మంజూరు
- రూ.20లక్షలతో ఒక్కో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం
- ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించనున్న ప్రభుత్వం
- తప్పనున్న అద్దె ఇబ్బందులు


అద్దె భవనంలో నిర్వహిస్తున్న చింతపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

పెద్దవూర : పల్లెలో మరింత మెరుగైన పాలన అందించేందుకు పంచాయతీలకు శాశ్వత, పక్కా భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ పలు సంస్కరణలు తీసుకొచ్చిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించేందుకు ముందడుగు వేస్తుంది. అందులో భాగంగా పల్లెలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వం.. పల్లెల్లో పచ్చదనాన్ని పెంచేందుకు హరితహారంలో భాగంగా ఏటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది. ఇవన్నీ ఒకవైపు అయితే.. పంచాయతీల్లో ప్రజలకు సేవలు అందించడం మరో అంశంగా పరిగణిస్తూ గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు ఉండాలని నిర్ణయించింది. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా పంచాయతీ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం దృష్టి సారించింది. గత 50ఏళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన కొన్ని పాత గ్రామపంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. కాగా తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం 500జనాభా కలిగి ఉన్న గిరిజన తండాలు, పల్లెలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. కానీ పక్కా భవనాలు లేక అరకొర సౌకర్యాలతో ఉన్న ఇరుకు, అద్దె గదుల్లో కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో రికార్డుల భద్రత, పాలక మండలి సమావేశాల నిర్వహణ, పంచాయతీకి అవసరమైన వస్తువులను భద్రపర్చడం ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితుల్లో పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. పట్టణాలకు దీటుగా గ్రామ పంచాయతీల్లో పరిపాలనను మెరుగుపర్చేందుకు అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారించిన ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీ భవనాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగానే మండలంలో 12నూతన గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఒక్కో పంచాయతీ భవనానికి రూ.20లక్షలు..
మండలంలో మొత్తం 26గ్రామపంచాయతీలు ఉండగా కొన్ని ఇరుకు, అద్దె గదుల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, మరికొన్ని శిథిలావస్థ భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో మండలంలో 12గ్రామపంచాయతీ కార్యాలయాలకు మహాత్మాగాంధీ జాతీయ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో పంచాయతీ భవనానికి రూ.20లక్షలు వెచ్చిస్తూ అధునాతన సౌకర్యాలతో నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 1600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన గ్రామపంచాయతీ భవనాలు నిర్మించనున్నారు. మండలంలో చింతపల్లి, గర్నెకుంట, జయరాంతండా, కుంకుడుచెట్టుతండా, లింగంపల్లి, నాయినవానికుంటతండా, పోతునూరు, పొట్టివానితండా, పులిచర్ల, శిర్సనగండ్ల, తుంగతూర్తి, ఊట్లపల్లి గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరయ్యాయి. వీటిలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, స్టోర్‌రూం, సమావేశ మందిరం, కంప్యూటర్ గది, మల్టీపర్పస్ రూం, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలతో కొత్త భవనాలు రూపుదిద్దుకోనున్నాయి.

నిధులు మంజూరు హర్షణీయం



గ్రామపంచాయతీలకు కొత్త భవనాలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషంగా ఉంది. గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి అన్ని వసతులు ఉన్న ఇళ్లు దొరకకపోవడంతో ఒకే గది ఉన్న ఇంటిని అద్దెకు తీసుకోవాల్సి వచ్చింది. దీంతో పరిపాలన కొనసాగించడం కష్టంగా మారింది. అదేవిధంగా గ్రామసభలను చెట్ల కింద నేలపై నిర్వహించుకోనేవాళ్లం. రికార్డులు భద్రపర్చుకోవడం ఇబ్బందిగానే ఉంది. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళా ప్రజాప్రతినిధులు, కార్యదర్శి చాలా ఇబ్బంది ఎదురైంది. కొత్త భవనాలను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలి.

– సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, సర్పంచ్, చింతపల్లి

బీజేపీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి


బీజేపీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతిస్తున్న కవిత

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నేత, ప్రముఖ సినీ నటి కవిత అన్నారు. బుధవారం సేవాలాల్ సేన పట్టణ అధ్యక్షుడు హన్మంతు, చందుతో పాటు పలువురు గిరిజనులు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్, రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలోబీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభారీ లచ్చిరెడ్డి, నల్లగొండ పార్లమెంటరీ బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు ప్రసాద్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, మూల రాజీరెడ్డి, బంటు సైదులు, చిలుకూరి శ్యాం, గిరి తదితరులున్నారు.

ఆలయంలో సినీ నటి కవిత పూజలు
పట్టణంలోని బంగారుగడ్డలో గల శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో బుధవారం బీజేపీ రాష్ట్ర నేత, ప్రముఖ సినీ నటి కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన ఆర్య వైశ్య సంఘం, వాసవీ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఆర్యవైశ్య మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు రాయపూడి భవానీ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిరునగరు పద్మావతి, తళ్లం పుష్పలత, వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రమాదేవి, గుండా లక్ష్మి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌లతో పాటు బీజేపీ నాయకులు లచ్చిరెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, సైదులు, శ్రీనివాస్‌రావు, రమాదేవిశ్యాం, సరిత శేఖర్ తదితరులున్నారు.

రైళ్లు నిలపాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ మీదుగా వెళ్లే రైళ్లను స్థానిక రైల్వే స్టేషన్‌లో నిలపాలని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ మేనేజర్ తారకేశ్వరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి నాయకులు చేగొండి మురళీయాదవ్ మాట్లాడుతూ.. మిర్యాలగూడ మీదుగా చెన్నై, నారాయణాద్రి, విశాఖడెల్టా రైళ్లు వెళ్తున్నా.. స్థానిక స్టేషన్‌లో నిలపడంలేదని, దీంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక రైల్వేస్టేషన్‌లో రైళ్లు నిలపాలని కోరారు. వినతిప్రతం అందజేసిన వారిలో నాయకులు చిర్ర మల్లేష్‌యాదవ్, జ్వాలా, అశోక్, నాగేశ్వర్‌రావు, మంగ్య, రైల్వే సిబ్బంది రాజేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, చిట్టినాయక్ తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు


గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మాడుగులపల్లి మండలంలోని ఇసుకబావిగూడెం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన సర్పంచ్ నిమ్మల గోవిందమ్మతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం సీఎం కేసీఆర్ అనేక నిధులను విడుదల చేసి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, పోరెడ్డి కోటిరెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ భిక్షం, ఎంపీటీసీ అంజిరెడ్డి సీతారాంరెడ్డి, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, స్థల దాత కట్టా అనంత్‌రెడ్డి, జడ రాములు, జానివిజయా తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం..
మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామం నుంచి పోరెడ్డిగూడెం, పాములపాడు, బీరెల్లిగూడెం వరకు 10కి.మీ మేర రూ.4.34కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ మోసిన్‌అలీ, పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచ్‌లు అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, పోరెడ్డి కోటిరెడ్డి, శ్రీశైలం, యాదయ్య, ఇంద్రారెడ్డి, అఫ్జల్, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కళింగరెడ్డి, చొక్కారావు, వెంకటాచారి పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు తెలంగాణ ప్రభుత్వం అండ

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


దేవరకొండ : భూపరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్


చందంపేట : క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : భూ నిర్వాసితులకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. నక్కలగండి రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన మోత్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగండి తండాకు చెందిన పలువురికి బుధవారం పట్టణంలో రూ.25లక్షల చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ముంపుకు గురైన కుటుంబాలను ఆదుకోనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఎకరాకు సాగు, తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని డిండి, నక్కలగండి ప్రాజెక్టులు పూర్తయితే దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రాజినేని వెంకటేశ్వర్‌రావు, నాగార్జున్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, అర్జున్‌సింగ్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం
చందంపేట : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గన్నెర్లపల్లి గేటు వద్ద బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రమావత్ లాలునాయక్ స్మారకంగా నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు తమలోని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం లాలునాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్‌కృష్ణ, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, శంకర్ నాయక్, అనంతగిరి, మహాలక్ష్మయ్య, లక్ష్మణ్‌నాయక్, మహేశ్, రవినాయక్, శోభన్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే భగత్, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి తదితరులు

నాగార్జునసాగర్ : దివంగత నేత నోముల నర్సింహయ్య 67వ జయంతి సందర్భంగా ఈనెల 8న హాలియాలో నోముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెగా వైద్యశిబిరాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కోరారు. బుధవారం నందికొండ హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో పెద్దవూర మండల జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, హాలియా, నిడమనూరు మార్కెట్ కమిటీల చైర్మన్లు జువ్వాజీ వెంకటేశం, మర్ల చంద్రారెడ్డితో కలిసి ఆయన మెగా వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషారెడ్డి, సాదం సంపత్‌కుమార్, బ్రహ్మానందరెడ్డి, వైస్ చైర్మన్ బిన్ని, కౌన్సిలర్లు కృష్ణ, మంగ్తానాయక్, రాంబాబు, ఆదాసు విక్రం, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాలకు స్థలం కేటాయించాలి


మంత్రిని సన్మానిస్తున్న న్యాయవాదులు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురంలో కోర్టు నూతన భవనాలకు స్థలం కేటాయించాలని కోరుతూ ప్రముఖ న్యాయవాది, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని బుధవారం సూర్యాపేటలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్, న్యాయవాదులు కలిశారు. అనంతరం స్థలం కేటాయింపు విషయంపై చర్చించిన అనంతరం మంత్రిని బార్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, ప్రభుత్వ న్యాయవాదులు ఉన్నం సత్యనారాయణ, సకినాల వేలాద్రి, సీనియర్ న్యాయవాదులు కె.ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లింగంపల్లి అంజయ్య, అలుగుబెల్లి నరేందర్‌రెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రావు, శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ మాత్యనాయక్

దేవరకొండ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని మండల విద్యాధికారి మాత్యనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీచేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రేణికుంట్ల రాజశేఖర్, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సంతోష్, శ్రీనివాస్, గణేష్, నర్సింహ, సైదులు, వినోద్ ఉన్నారు.

బహుజనులకు రాజ్యాధికారమే ఎంఎస్పీ లక్ష్యం


మిర్యాలగూడటౌన్ : సోషలిస్ట్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఏడుకొండలు

మిర్యాలగూడ టౌన్ : బహుజనులకు రాజ్యాధికారమే మహాజన సోషలిస్ట్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలు అన్నారు. బుధవారం పట్టణంలో పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయ వద్ద ఆయన పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఏర్పడిన మహాజన సోషలిస్ట్ పార్టీ రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేదల కోసం రాజీలేని ఉద్యమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముడుపు శ్రీనివాస్, వివిధ మండలాల ఇన్‌చార్జ్‌లు యంపాగు ప్రసాద్, శంభయ్యమాదిగ, కలకొండ హరీష్, కోట చంద్రబాబు, సురేష్, ప్రసాద్, కృష్ణ తదితరులున్నారు.

హాలియా : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వికలాంగుల రాజ్యాధికార సాధనే మహాజన సోషలిస్టు పార్టీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఆడేపు నాగార్జున మాదిగ అన్నారు. బుధవారం ఎంఎస్పీ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు గడుసు సైదీష్‌మాదిగ, మండల నాయకులు గార్లపాటి ప్రసాద్ మాదిగ, ఆడేపు నవీన్, ఈగల కిరణ్, రాజు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాల స్థలాన్ని కాపాడాలని వినతి


మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్

హాలియా : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో శుభ్రం చేస్తుండగా కాకతీయ కాలం నాటి పురాతన విగ్రహం బయటపడిందన్నారు. బయల్పడిన పురాతన విగ్రహానికి కళాశాలలో దేవాలయం కట్టె ఆలోచనను వెంటనే విరమించుకోవాలని కోరారు. కళాశాల స్థలాన్ని కాపాడాలని కోరుతూ డీఐఈఓ దస్రూనాయక్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, విద్యార్థులు చందు, నవీన్, శ్రీకాంత్, సాయి, రాణి, స్వప్న, విజయ, రేణుక ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చింతపల్లి : మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు గ్యార సంపత్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటాల్లో యూటీఎఫ్ ముందుంటుందని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని, సకాలంలో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో హనుమంతు, వాణి, సత్యనారాయణ, స్వర్ణకుమారి, శోభ, ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న దామరచర్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కొర్ర సైదానాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు పాఠశాలలో మత బోధన చేస్తుండడంతో పలుమార్లు విద్యాధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో జగన్‌నాయక్, వాదుద్, వీరన్న, నుమన్, తరుణ్, ఉపేందర్, ఆకాశ్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ : వేములపల్లి మండల కేంద్రంలోని అద్దంకి– నార్కట్‌పల్లి జాతీయ రహదారి వెంట హైమాస్ట్ లైట్లు, సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలని ఎంపీపీ పుట్టల సునీత బుధవారం మాడుగులపల్లి టోల్‌ప్లాజా మేనేజర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. హైమాస్ట్ లైట్లు, సర్వీస్ రోడ్లు లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి శెట్టిపాలెం బస్‌స్టాప్ వరకు, అదే విధంగా అమిరెడ్డి రాంరెడ్డి ఇంటి నుంచి ఎస్‌ఎస్పీ క్యాంపు కాలనీ వరకు విద్యుత్ పోల్స్, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆమె వెంట పుట్టల కృష్ణయ్య, మాతంగి చంటి, దైద గిరి, పుట్టల జానయ్య తదితరులు ఉన్నారు.

చంద్రమౌళి మృతికి నివాళి


చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జైవీర్‌రెడ్డి తదితరులు

హాలియా : పట్టణంలోని మూడో వార్డుకు చెందిన కాంట్రాక్టు లెక్చరర్, సీనియర్ జర్నలిస్టు కుకడాల చంద్రమౌళి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బుధవారం పట్టణంలో జరిగిన చంద్రమౌళి దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకనాల శ్రీధర్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పానుగోతు రవినాయక్, అసెంబ్లీ పాలక ఇన్‌చార్జ్ దిలీప్‌కుమార్, కంకనాల నివేదితరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, పురుషోత్తం యాదవ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, ఉన్నారు.

7న సర్వసభ్య సమావేశం

త్రిపురారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం 10గంటలకు ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అలివేలు మంగమ్మ బుధవారం తెలిపారు.

బహుమతులు అందజేత


బహుమతులు అందజేస్తున్న పాఠశాల చైర్మన్

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని శ్రీనివాస్‌నగర్‌లో గల ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఇటీవల నిర్వహించిన గ్రీటింగ్‌కార్డ్, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు, అధ్యక్షులు రాజేశ్వరి, ప్రిన్సిపల్ సురేష్, ప్రాన్సిస్ తదితరులున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిర్యాలగూడ : రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. బుధవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతును రాజుగా చేసేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. సమావేశంలో గౌరు శ్రీనివాస్, కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, సైదిరెడ్డి, నాగరాజు, వెంకటయ్య, బంటు దుర్గయ్య, బుచ్చయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

భీమిరెడ్డి శత జయంతిని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 9న నిర్వహించే భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు. బుధవారం పట్టణంలోభీమిరెడ్డి శత జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వసుకుల సైదమ్మ, వస్కుల గోపి, మోహన్‌నాయక్, కాశి, జ్యోతి, కార్తీక్, సందీప్, రామ్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న కిషన్‌నాయక్

దేవరకొండ : పీఏపల్లి మండలానికి చెందిన పోలె మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. దీంతో పీసీసీ సభ్యుడు, కర్నాటిపల్లి ఎంపీటీసీ నేనావత్ కిషన్‌నాయక్ బుధవారం హైదరాబాద్‌లో మహేందర్‌కు వైద్య ఖర్చులకు రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఏవీ రెడ్డి, నాగరాజు, వెంకటేష్‌రెడ్డి, విజయ్, తదితరులున్నారు.